మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే బండారి

ఉప్పల్, ఏప్రిల్ 23: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

నేడు తూంకుంటలో కేటీఆర్ సభ

శామీర్‌పేట, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు సభను జయప్రదం చేయాలని మంగళవారం బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ సందర్భంగా తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సకాలంలో చేరుకోవాలని కోరారు.

రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్‌కు తరలిరావాలి

ఘట్‌కేసర్,ఏప్రిల్23: ఈనెల 24న జరిగే మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఘట్‌కేసర్ మున్సిపాలిటీ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఉదయం 8:30 నిమిషాలకు బైక్‌ర్యాలీతో బయలుదేరి శామీర్‌పేట్‌లోని దొంగల మైసమ్మ చౌరస్తా వద్దకు చేరుకొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

'అనురాగ్'లో ఎర్త్‌డే పోస్టర్ మేకింగ్ పోటీలు

పోటీల్లో విజేతకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ సి.మల్లేష్

ఘట్‌కేసర్,ఏప్రిల్23: ఘట్‌కేసర్ మండలం వెంకటాపురంలోని అనురాగ్ యూనివర్సిటీలో మంగళవారం ఎన్‌సీసీ ఎర్త్‌డే పోస్టర్ మేకింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు,సిబ్బందికి భూమి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి బ్లూలా, రెండో బహుమతి అఖిల గెలుచుకున్నారు. అనంతరం అనురాగ్ యూనివర్సిటీ సీటీవో డాక్టర్ సి.మల్లేష్ ఎన్‌సీసీ యూనిట్ విజేతలకు బహుమతులను అందజేశారు.

సంస్కృతి కళాశాలలో పాలీసెట్‌కు ఉచిత శిక్షణ

ఘట్‌కేసర్, ఏప్రిల్23: పాలీసెట్ ప్రవేశ పరీక్షకు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత కోచింగ్‌ను అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.శివకేషవ్ రెడ్డి,కోఆర్డినేటర్లు జె.మోహన్,జి.మణికుమార్‌లు తెలిపారు. ఈనెల 25 నుంచి తరగతులను ప్రారంభం అవుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు రిజిస్టేషన్, వివరాల కోసం 9505518259, 9550208072ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ఉప్పల్ డిగ్రీకళాశాలలో విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత

రామంతాపూర్,ఏప్రిల్ 23: ఆంగ్లనాటక పితామహుడు షేక్స్‌పియర్ జయంతిని ఉప్పల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించి పలు పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, సుచరిత,వెంకటేశ్వర్లు,మురళి,శ్రీదేవి,తిరుపతయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

మోదీని మరోసారి పీఎం చేద్దాం..

రామంతాపూర్,ఏప్రిల్ 23 : రామంతాపూర్ డివిజన్‌లోని నెహ్రూనగర్, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో ఈటల రాజేందర్ సతీమణి జమున,స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావుతో కలిసి మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జమున మాట్లాడుతూ మోదీని మరోసారి ప్రధానమంత్రిని చేద్దామన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా ఈట రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళామోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ,ముత్తినేని జగదీశ్,గడ్డం సాయికిరణ్,బాలకృష్ణగౌడ్,కుమార స్వామి,రేవు నర్సింహ, మాణిక్యం,సంతోష్,వెంపటి శ్రీనివాస్,మహేశ్వర్ రెడ్డి,తిరుపతయ్య,బి. లింగం,దయానంద్‌రెడ్డి,ఆనంద్,రవి,తాళ్ల మంగ,అంబటి భ్యాగ్యలక్ష్మి, అరుణ,వీణ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ..

మేడ్చల్, ఏప్రిల్ 23: బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం బీజేపీ నగరశాఖ ఆధ్వర్యంలో మేడ్చల్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత పాతూరి సుధాకర్ మాట్లాడుతూ ప్రజలంతా బీజేపీ పాలనను కోరుకుంటున్నారన్నారు. బీజేపీ తరుపున పోటీ చేస్తున్న ఈటల రాజేందర్‌ను గెలిస్తే ఆయనకు ఉన్న పాలన అనుభవం నియోజకవర్గం, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 23: నాగారం మున్సిపల్ చైర్మన్ కొకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సాయి సంజీవనగర్ కాలనీ సంక్షేమ సంఘం పాలకవర్గం, కాలనీ వాసులు మంగళవారం మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. కాలనీ అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నారాయణరావు, కోశాధికారి సత్యదేవ్, లక్ష్మీ,ప్రసాద్, రమేష్, చందన్, హరి, అమర్‌నాథ్ శర్మ, నాగేశ్వరశాస్త్రి, రవి, స్వామి, గోవింద్, పలువురు పార్టీలో చేరారు.

ఓఆర్ఆర్‌పై డీసీఎంను ఢీకొట్టిన లారీ.. వ్యక్తి మృతి

ఘట్‌కేసర్,ఏప్రిల్23: ఓఆర్ఎస్ ఎగ్జిట్ 9 వద్ద మంగళవారం డీసీఎంను లారీ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఘట్‌కేసర్ సీఐ సైదులు కథనం ప్రకారం ఓఆర్ఆర్‌పై పెద్ద అంబర్‌పేట్ వైపు వెళుతున్న లారీ వెనుకాల వెళ్తున్న డీసీఎంను లారీని ఢీకొట్టింది.దీంతో డీసీఎం డ్రైవర్ అల్లా షేక్‌తలకు బలమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు.క్లీనర్ ఆసిఫ్ గాయాల నుంచి బయటపడి పోలీసులకు ప్రమాద సమాచారాన్ని అందించాడు.ఘట్‌కేసర్ పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నయవంచన కాంగ్రెస్ నైజం

పీర్జాదిగూడ బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడు బండారి రవిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, పక్కన మేయర్ జక్క వెంకట్‌రెడ్డి తదితరులు.

- ఆరు గ్యారంటీలు అప్పడే ఆవిరయ్యాయి
- ప్రజల్లో కాంగ్రెస్‌పై పూర్తిగా వ్యతిరేకత
- కరెంట్, తాగునీటి కటకటతో ప్రజలు విసిగిపోయారు
- ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే మల్లారెడ్డి పిలుపు

బోడుప్పల్, ఏప్రిల్23: వంచించి మోసగించడమే కాంగ్రెస్ నైజమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం పీర్జాదిగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పీర్జాదిగూడ బల్దియా బీఆర్ఎస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బండారి రవిందర్, ఎడవెల్లి రఘువర్ధన్‌రెడ్డిని నియమిస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేలా కృషిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మూడు నెలల్లోనే తన నిజస్వరూపం బయటపడిందని, ఇచ్చిన 6గ్యారంటీలు 3నెలల్లోనే ఆవిరైపోయాయని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలకు ప్రజలల్లో చర్చకు రాకుండా బీఆర్ఎస్ పైన రోజుకో పసలేని అభియోగాలు మోపుతూ కాలం దాటవేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సాక్షిగా మరోసారి ప్రజలను వంచించడానికి కాంగ్రెస్ సిద్ధమైందని, ఈ కుట్రలను బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో కాంగ్రెస్‌పై పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని, ఈ అవకాశాలను వినియోగించుకుని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధిచెప్పాలని పార్టీ శ్రేణులను కోరారు. ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఒక్కసారికూడా ప్రజలకు కనిపించలేదని, మల్కాజిగిరికి చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. కరెంట్ కష్టాలు, తాగునీటి కటకటతో ప్రజలు ఇప్పటికే విసిగిపోయారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణ మాఫీ అంటూ... ఇప్పుడు ఆగస్టులో మాఫీ చేస్తామంటూ మరో సరికొత్త డ్రామాకు సీఎం రేవంత్ తెరలేపుతున్నారనిఆయన విమర్శించారు.

రాగిడి గెలుపు తథ్యం: మేయర్

మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే శ్రీరామరక్షగా నిలుస్తాయని, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అన్నారు.

బుధవారం జరిగే రాగిడి నామినేషన్ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో పార్టీశ్రేణులు భారీగా తరలిరావాలనిఆయన కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు మహే శ్, పోచయ్య, మధుసూరన్ రెడ్డి, అనంతరెడ్డి, నాయకులు రఘుపతిరెడ్డి, సతీష్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, మనోరంజన్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, జావిద్‌ఖాన్, ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

'మల్కాజిగిరి'కి 12 నామినేషన్లు

మేడ్చల్, ఏప్రిల్ 23 (నమస్తే తెలంగాణ): మల్కాజిగిరి పార్లమెంట్ స్థానానికి మంగళవారం 12నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ అభ్యర్థిగా మేడ్ సత్యం రెండు సెట్లు, తల్లాడ వెంకటేశ్వర్లు ఒక సెట్ నామినేషన్లు దాఖలు చేశారు. భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి రెండు సెట్లు, రాష్ట్రీయ మానవ పార్టీ అభ్యర్థిగా కేవీ.గీత, విడుతలై చిరుతాయిగల్ కట్చ్ అభ్యర్థిగా ఆంజనేయులు రెండు సెట్లు, శ్రమజీవి పార్టీ అభ్యర్థిగా జక్కుల నర్సింలు, రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా కొండా అప్పారావు రెండు సెట్ల నామినేషన్లు దాఖాలు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు. బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా కేపీ. విజయ్ కుమార్, అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా చేపూరి రాజు నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులు గంటా చరితరావు, దొంతుల భిక్షపతి, ముస్త్యాల రామచంద్రం ఒక్క సెటు నామినేషన్ పత్రాలు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ వెల్లడించారు. నామినేషన్ల పక్రియకు మరో రెండు రోజులు మాత్రమే గడువు మిగిలింది.

సమస్యలపై అధికారుల నిలదీత

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గ్యామా

కీసర, ఏప్రిల్ 23: కీసర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లారపు ఇందిరలక్ష్మీ నారాయణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఎంపీటీసీలు అధికారులను నిలదీశారు. కీసరలోని సర్వే నంబర్ 315లో ప్రభుత్వ భూమి సుమారు 4 ఎకరాల వరకు ఉందని, ఇటీవల రెవెన్యూ అధికారులు ఆ స్థలంలో బోర్డు నాటి తొలగించారని ఆ భూమికి సంబంధించిన వివరాలను రెవెన్యూ అధికారులు వివరించాలని మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ భూమిని ప్రజా అవసరాల కోసం ఉపయోగించాలని కోరారు.గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో ఈ వేసవి కాలంలో ఎక్కడ నీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు ప్రత్యేక చొరువ చూపాలని కోరారు. పలు గ్రామాల్లో అక్రమ కట్టడాలు, నిర్మాణాలు చేస్తున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ జలాల్‌పురం సత్తిరెడ్డి కోరారు. యాద్గార్‌పల్లి పంచాయతీ కార్మికులకు 9 నెలల నుంచి జీతాలు రావడం లేదని, ఈ విషయంలో అధికారులు ఏం చేస్తున్నారని ఎంపీటీసీ నిలదీశారు. పన్నులు వసూలు చేసి ఆ డబ్బులను ఎస్‌టీఓలో జమచేయకుండా ఇష్టానుసారంగా వాడే పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయాలని ఎంపీటీసీ నారాయణశర్మ ఎంపీడీవోను కోఆరు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్తిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీడీవో గ్యామ, ఎంపీటీసీలు ప్రమీలరెడ్డి, కవితశశికాంత్, నారాయణశర్మ, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ వార్మింగ్‌పై అవగాహన ర్యాలీ

కొండాపూర్, ఏప్రిల్ 23: గ్లోబల్ వార్మింగ్‌తో ఎదురయ్యే అనర్థాలను వివరిస్తూ మంగళవారం కొం డాపూర్‌లోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు అవగాహన ర్యా లీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రచయిత, స్కూల్స్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.కాలుష్యం, నీటి కొరత, అధిక మోతాదులో ప్లాస్టిక్ వినియోగం ద్వారా ఏర్పడుతున్న గ్లోబల్ వార్మింగ్‌తో భవిష్యత్తులో తీవ్ర అనర్థాలు ఎదురవుతాయని, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులు ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిం చారు. కొండాపూర్, రాఘవేంద్రకాలనీ,హఫీజ్‌పేట్‌లలో ర్యాలీని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా రాజారావు

నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

మేడ్చల్, ఏప్రిల్ 23 : ఎస్టీయుటీఎస్ మేడ్చల్ అధ్యక్షుడిగా రాజారావు ఎన్నికయ్యారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు రవికుమార్, ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజారావు ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా ఆర్ఎం నాగేశ్వర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకమన్నారు. చాలా ఏండ్లుగా నిలిచిపోయిన ఉపాధ్యాయ పదోన్నతులు, పెండింగ్‌లో ఉన్న బదిలీల సమస్యలను వెంటనే పరిష్కరించి, బదిలీలు చేపట్టాలని, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపినాథ్, మోహన్‌కుమార్, మండల నాయకులు శివకాంత్, రామ్మోహన్‌రావు, సోమశేఖర్‌రావు, ప్రభాకర్, విజయ్, లక్ష్మి, ఫాతిమా, మాదురమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి



చర్లపల్లి డివిజన్ బీఎన్‌రెడ్డినగర్‌లోని శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు

వినాయకనగర్‌లోని ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్/ఉప్పల్/మల్కాజిగిరి, ఏప్రిల్ 23: ఉప్పల్, మల్కాజిగిరి, మేడ్చల్ నియోజకవర్గాల్లో మంగళవారం హనుమాన్ జయంతిని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు చోట్ల హనుమాన్ శోభాయాత్రలు యువత ఘనంగా నిర్వహించారు. ఆయాల ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఉదయం స్వామివారికి సింధూరం అలంకరణ, తమలపాకుతలో పూజలు, అర్చనలు నిర్వహించారు. వినాయకనగర్ డివిజన్‌లోని ఆంజనేయ స్వామి ఆలయం, అల్వాల్ సర్కిల్‌ల పరిధిలోని హనుమాన్ ఆలయాల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆయన సతీమణి మమతరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.చర్లపల్లి డివిజన్ పరిధిలోని చిన్న చర్లపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయం, బీఎన్‌రెడ్డి నగర్‌లోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు.

రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి

సూరారం డివిజన్ నెహ్రూనగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ తదితరులు

జగద్గిరిగుట్ట సంజయ్‌పురి కాలనీ జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్ తదితరులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట/కేపీ హెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 23: ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం గాజుల రామారం సర్కిల్, సూరారం డివిజన్ నెహ్రూ నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఓట్ల కోసం రాజకీయాలు చేసే బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకవైపు అయితే.. ప్రజా సంక్షేమం కోసం రాజకీయాలకతీతంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుందామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్‌తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

–జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి సంజయ్‌పురి కాలనీ, జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఎంఎన్, రెడ్డినగర్ ఫేజ్–1, 2, 3, 4 వెంకటేశ్వర కాలనీ ఈస్ట్, వెస్ట్ ప్రాంతాల్లో జరిగిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుద్రశోక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

– మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నిజాంపేట్‌లోని పలు పార్కుల వద్ద నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగారా యప్రసాద్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పలువురు కార్పొరేటర్‌లతో కలిసి మార్నింగ్ వాకర్స్‌తోపాటు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రగతినగర్‌లోని 6, 25వ డివిజన్‌లో ఎన్టీఆర్‌నగర్ పార్కులో కార్పొరేటర్లు పైడి మాధవి, సుజాత, రాఘవేంద్రరావు, బాలాజీనాయక్ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవికాంత్, మహిళా విభాగం అధ్యక్షురాలు అర్పిత ప్రకాశ్, నాయకులు, మహిళా నాయకులు, మార్నింగ్ వాకర్స్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజార్టిని అందించాలని కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కార్పొరేటర్ సమావేశమై... ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతు పలుకాలని కోరారు. కార్యక్రమలంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు బొట్టు విష్ణు, సంతోష్‌యాదవ్, తదితరులు ఉన్నారు.

– పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని బాలానగర్ ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మంగళవారం మల్లికార్జునకాలనీలోని ఆయన కార్యాలయంలో డివిజన్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు సయ్యద్ ఎజాజ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి..

మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారని, ఈ సందర్భంగా జరిగే మహార్యాలీలో పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. తూంకుంటలోని దొంగలమైసమ్మ ఆలయం వద్ద నుంచి జరిగే నామినేషన్ ర్యాలీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారని, ప్రజలు తరలిరావాలని కోరారు.

అనధికార వాటర్‌ప్లాంట్లు మూసివేత

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 23:జనావాసాలమధ్య కొనసాగుతున్న అనధికార వాటర్‌పాట్లను రెవెన్యూ అధికారులు మూసివేయించారు. జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్ భగత్‌సింగ్‌మార్గ్‌వీధిలో కొన్నేండ్లుగా నీటివ్యాపారం సాగుతున్నది. వేసవిలోనూ యథేచ్ఛగా కొనసాగుతుండటంతో సమీపంలోని బోర్లు ఎం డిపోయే పరిస్థితి నెలకొన్నది. దీంతో ఇటీవల స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యా దు చేశారు. బోర్ల నుంచి నీటిని తీసుకుని క్యాన్లు, చిన్న ట్యాంకులతో అమ్ముకుంటున్నారు. ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ జగన్ దృష్టికి తీసుకువెళ్లి పరిస్థితి వివరించారు. దీంతో మంగళవారం రెవెన్యూ సిబ్బంది 3 వాటర్ ప్లాంట్లను మూసివేయించారు.

అప్పుల బాధతో యానిమేషన్ కథ రచయిత ఆత్మహత్య

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 23ః అప్పుల బాధతో మూవీ యానిమేషన్ కథ రచయిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మణికొండ పంచవటికాలనీ విక్రమ్ హైట్స్‌లో నివసించే మూవీ యానిమేషన్ స్టోరీ రైటర్ దాసరి లలిత సాయి ప్రశాంత్(45) పెళ్లికాకపోవడంతో ఓంటరిగా నివసిస్తున్నాడు. సోమవారం మద్యాహ్నం 2 గంటల సమయం నుంచి ఎవరు ఫోన్ చేసిన సాయి ప్రశాంత్ ఫోన్ లేపకపోవడంతో సాయంత్రం అతడి బందువులు అక్కడి వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేశారు. కాగా సాయి ప్రశాంత్ ఆత్మహత్య చేసుకుని ప్యాన్‌కు వెలాడుతూ కనిపించడంతో రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు త